
గజ వాహనంపై స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

# యాదగిరిగుట్టలో నిత్య పూజలు

**శాస్త్రోక్తంగా స్వామి, అమ్మవార్ల కల్యాణం**

యాదగిరిగుట్ట, నవంబర్ 25 : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో కార్తీక మాసం శనివారం సందడి నెలకొంది. క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, తిరు మాఢవీధులు, గర్భాలయ ముఖ మండపంలో భక్తులే దర్శన మిచ్చారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తులకు సువర్ణపుష్పార్చన నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల నిత్య తిరు కల్యాణోత్సవం వైభవంగా జరిపారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించి, తిరువారాధన, ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సుదర్శన ఆళ్వారులకు కొలుస్తూ హోమం జరిపారు. కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం వెండి మొక్కుజోడు, దర్బార్ సేవలు నిర్వహించారు. 785 మంది దంపతులు వ్రత పూజల్లో పాల్గొన్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. పాతగుట్టలో ఆర్జిత పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటంకంగా కొనసాగాయి. స్వామివారిని సుమారు 30వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ. 34,39,457 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.గీత తెలిపారు.

# భిక్షమయ్యగౌడ్‌ను విమర్శించే స్థాయి అయిలయ్యకు లేదు

- గౌడ సంఘం నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు

ఆలేరు రూరల్, నవంబర్ 25 : మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యకు లేదని గౌడ సంఘం నాయకులు అన్నారు. శనివారం మండలంలోని గుండ్లగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బూడిద భిక్షమయ్యగౌడ్ భిక్షతో రాజకీయంలో ఎదిగి ఆయననే విమర్శించడం సమంజసం కాదన్నారు. మరోసారి విమర్శిస్తే గౌడ కులస్తులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సమావేశంలో బీమగాని వెంకటేశం గౌడ్, చెక్కిల్ల శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌గౌడ్, రమేశ్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, మిట్ట జగన్‌గౌడ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# కాంగ్రెస్ అంటే గోస.. బీఆర్‌ఎస్ అంటే భరోసా

- రేవంత్‌రెడ్డి నోట మళ్లీ 3 గంటల కరెంట్ ముచ్చటే వస్తుంది
- రైతులు ఆలోచించి ఓటు వేయాలి
- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు


కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, చిత్రంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు హరిశంకర్

యాదగిరిగుట్ట, నవంబర్ 25 : కాంగ్రెస్ పార్టీ అంటేనే గోస అని బీఆర్‌ఎస్ పార్టీ అంటే భరోసా అని.. కాంగ్రెస్ వస్తే రైతు రాజ్యం పోయి రాబంధుల రాజ్యం వస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో బొమ్మలరామారం మండలంలోని తిరుమలగిరికి చెందిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ తెల్జిరి నర్సింహ, వార్డు సభ్యులు శ్రీను, కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు దేవసోత్ శానూర్‌తో పాటు 100 మంది, ఆత్మకూరు(ఎం) మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగపాక బాలనర్సయ్య, రవి, రామచందర్‌తో పాటు 50 మంది, దుప్పెల్లికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు, రాజాపేట మండలంలోని నెమిలే గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెట్టి వ్యవసాయాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నోట మళ్లీ 3 గంటల కరెంటు ముచ్చట వస్తుందని, అదే అజ్ఞానం, అహంకారంతో రైతులపై విషం జిమ్ముతున్నాడని విమర్శించారు. రైతులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. పదేండ్లలో బీఆర్‌ఎస్ చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఓటుకు నోటు దొంగ రేవంత్‌రెడ్డి

- బీర్ల అయిలయ్య పెద్ద భూ కబ్జా కోరు
- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆలేరు, నవంబర్ 25 : ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి ఆలేరు నియోజకవర్గానికి వచ్చి బీఆర్‌ఎస్ పార్టీ గురించి మాట్లాడడం సిగ్గుచేటని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలోని 11వ వార్డులో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని, రేవంత్‌రెడ్డి పిచ్చి కూతలు మానుకోవాలని, డబ్బులకు ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్లు అమ్ముకుంటూ తమ గురించి మాట్లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ ఆలేరు అభ్యర్థి బీర్ల అయిలయ్య పెద్ద కబ్జాకోరు అని, సేవ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని విమర్శించారు. పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గాన్ని ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు. అనంతరం ఆలేరు పట్టణంలో బీజేపీ, కాంగ్రెస్ నుంచి 100 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్, ఆర్టీఏ మెంబర్ కృష్ణ, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు కందుల శంకర్, జూకంటి ఉప్పలయ్య, జూకంటి రవీందర్, మొరిగాడి వెంకటేశ్ ఆడపు బాలస్వామి పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ కృషి


మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆలేరు, నవంబర్ 25 : మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ బీఆర్‌ఎస్ అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రియాజ్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. లక్ష న్నర మంది ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇమామ్‌లకు నెలకు రూ.5వేల గౌరవ వేతనం ఇస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అజ్మత్ పాషా, సర్వర్, సలీం, మదర్, గోరిమియా, జమాల్, అంజద్, కాసిం, సాజీమ్, షాబుద్దీన్, ఎండి ఫయాజ్, పుట్ట మల్లేష్ గౌడ్, వస్పర్ శంకరయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


సమ్మేళనంలో పాల్గొన్న ముస్లింలు

# ప్రభుత్వ విప్ సునీత గెలుపు కోసం కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు హరిదీప్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), నవంబర్ 25 : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం యువకులు కృషి చేయాలని కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పారుపల్లి, పల్లెపహాడ్, మోదుగుకుంట, కప్రాయపల్లి, మోదుగుబావిగూడెం, పుల్లాయిగూడెం, తుక్కాపురం, పోతిరెడ్డిపల్లి, సర్వేపల్లి, రాయిపల్లి, కోరటికల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, సర్పంచులు రమేశ్‌గౌడ్, సత్తయ్యగౌడ్, గిరిజ, మాధవి, మాజీ ఎంపీపీ భాగ్యశ్రీ, మాజీ వైస్‌ఎంపీపీ కాలే మల్లేశం, బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్‌రెడ్డి, చుంచు నాగరాజు, శంతన్‌రాజు, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# అయిలయ్యను ఓటేస్తే ఆగమైపోతాం

రాజాపేట, నవంబర్ 25 : కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యకు ఓటేస్తే ప్రజలు ఆగమైపోతారని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డొంకెన మహేందర్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని రఘునాథపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌పై బీర్ల అయిలయ్య అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకోబోమని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఆలేరు గడ్డపై ముచ్చటగా మూడవసారి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నియోజకవర్గ యువజన నాయకులు కటకం స్వామి, కొమ్మగాని రాజు, బత్తెం కనకరాజు, మిట్ట కార్తీక్‌గౌడ్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ రాజు ఉన్నారు.